వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 115 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-

## స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత

- ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు
- ఓటర్ల తుది జాబితా విడుదల



హైదరాబాద్,
పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 12,867 పంచాయతీల్లో 1,67,33,584 మంది ఓటర్లున్నట్టు తెలిపింది. ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు, 493 ఇతరులు ఉన్నారని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల కన్నా మహిళలే అత్యధికంగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు

-మిగతా 3 లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

- సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు
- 24న వాదనలు వింటామని స్పష్టం చేసిన ధర్మాసనం

హైదరాబాద్,
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం

-మిగతా 3లో





## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి పాలన

- ఫార్మాసిటీ భూముల్లో రియల్ దందా
- మాజీమంత్రి హరీష్ రావు ఆరోపణ

హైదరాబాద్
రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు మాజీ సీఎం కేసీఆర్ సేకరించారని గుర్తుచేశారు. ఫార్మాసిటీకి అన్ని

-మిగతా 3 లో



## క్రీడా యూనివర్సిటీ తో అందరికీ శిక్షణ ఇప్పిస్తాం



- క్రీడారంగానికి ప్రత్యేక ప్రోత్సాహం
- గడచిన పదేళ్లలో క్రీడారంగాన్ని విస్మరించారు
- ఒలింపిక్స్‌లో భారత్ పరిస్థితిని యువత ఆలోచించాలి
- యువతను సన్మార్గంలో నడిపేందుకు క్రీడలకు ప్రోత్సాహం
- సీఎం కప్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,
ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.

-మిగతా 3 లో

-మిగతా



## వెనక్కి తగ్గిన మంత్రి కొండా సురేఖ

- వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడి
- బేషరతుగా క్షమాపణలు కోరుతూ ప్రకటన

వరంగల్, మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్న వేళ.. ఆమె ఓ మెట్టు దిగొచ్చారు. అక్కినేని, సమంత కుటుంబానికి బాధించడం తన ఉద్దేశం కాదని ఆమె అన్నారు. ఈ మేరకు సమంత ఎక్స్ పోస్ట్‌కు మంత్రి సమాధానం ఇచ్చారు. సినీ రంగంలో సమంత ఎదిగిన తీరు తనకు ఆదర్శమన్నారు. 'మహిళా నాయకుల

-మిగతా 3 లో

## ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

- తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,
ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం

-మిగతా 3 లో





## కొండా సురేఖపై క్రిమినల్ కేస్

నాంపల్లి కోర్టులో కేసు దాఖలు చేసిన నాగార్జున

హైదరాబాద్,
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా

-మిగతా 3 లో

## జైళ్లలో ఖైదీలందరినీ సమానంగా చూడాలి

- కులవివక్షకు స్వస్తి పలకాలి
- కులం ఆధారంగా పనుల కేటాయింపు అమానవీయం
- జైలు వ్యవస్థలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలి
- జైలు మాన్యువల్స్‌లో నిబంధనలు తక్షణమే సవరించాలి :
- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ
జైళ్లలో కుల ఆధారిత వివక్షను భారత సర్వోన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ఆ వివక్షకు ముగింపు పలకాలని సుప్రీంకోర్టు తెలిపింది. ఖైదీలందరినీ సమానంగా చూడాలని వివరించింది. పలు రాష్ట్రాల జైలు మాన్యువల్స్‌లో వివక్షతో కూడిన నిబంధనలను తక్షణమే సవరించాలని ఓ తీర్పులో

-మిగతా 3 లో



## సంక్షేమ పథకాల కోసమే డీజీటల్ కార్డులు

- అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం
- సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్,
సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం

-మిగతా 3 లో



అక్టోబర్ 2024

ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# నిశ్శబ్దాన్ని బలహీనతగా తీసుకోవద్దు

కొండా సురేఖ వ్యాఖ్యలపై నటి రకుల్ స్పందన



హైదరాబాద్,
మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ సినీరంగం ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజా రకుల్ ప్రీత్‌సింగ్ కూడా ఈ వ్యవహారంపై స్పందించారు. ఈ నేపథ్యంలో రకుల్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. తనకు ఏ వ్యక్తి/రాజకీయ పార్టీతో సంబంధం లేదని ప్రకటించారు. 'సృజనాత్మకత, వృత్తి నిపుణతకు తెలుగు చలనచిత్ర ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ అందమైన తెలుగు ఇండస్ట్రీలో నాది గొప్ప ప్రయాణం. ఇప్పటికీ ఇండస్ట్రీతో సత్సంబంధాలు కలిగి ఉన్నాను. ఒక మహిళ గురించి దారుణమైన, దుర్మార్గమైన నిరాధార ఆరోపణలు చేయడం విని బాధగా అనిపించింది. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మరో మహిళ ఇలా వ్యాఖ్యానించడం మరింత బాధించింది. హుందాగా వ్యవహరించాలనే ఉద్దేశంతోనే మేమంతా నిశ్శబ్దంగా ఉన్నాం. కానీ, అదే మా బలహీనత అనుకోవద్దు. నేను రాజకీయాలకు దూరంగా ఉండే వ్యక్తిని. రాజకీయ ప్రయోజనాల కోసం నా పేరును ఉపయోగించవద్దని కోరుతున్నా. నటులు, సృజనాత్మకత కలిగిన వ్యక్తులను రాజకీయాలకు దూరంగా పెట్టండి. వార్తల్లో నిలిచేందుకు వారి పేర్లను వాడుకొని కల్పిత కథనాలను సృష్టించవద్దని సినీ నటి రకుల్ ప్రీత్‌సింగ్ పేర్కొన్నారు.

# సుప్రీం తీర్పుకు భిన్నంగా రేవంత్ వైఖరి

-డిఎస్సీ ఫలితాల్లో అమలు కాని రిజర్వేషన్
-9న నిరసలనకు మందకృష్ణ పిలుపు



హైదరాబాద్,
సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. … అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.. వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని .. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాడరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

# అజారుద్దీన్‌కు ఈడీ సమన్లు

హెచ్‌సీఏ నిధులు దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు



హైదరాబాద్: భారత మాజీ కెప్టెన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ అజారుద్దీన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ చర్యలు తీసుకుంది. పలు ఆరోపణలపై గతేడాది నవంబర్‌లోనే ఈడీ సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ కేసులో మూడు ఎఫ్ఐఆర్‌లు, రూ. 20 కోట్ల మేరకు హెచ్‌సీఏ నిధులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపిస్తూ తెలంగాణ అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) చార్జిషీట్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే అజారుద్దీన్‌కు సమన్లు పంపడం ఇదే తొలిసారి. దీంతో ఆయన దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సి ఉంది.

# మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి


1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా
మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే
పదేళ్ల పాటు అప్పులు ..తిప్పలు తప్ప మరోటి లేదు
తప్పులు…అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం
పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే
బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్



హైదరాబాద్,
హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు… అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది… రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి… నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి… వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఊరట

ఐదురోజుల బెయిల్ మంజూరు చేసిన కోర్టు



హైదరాబాద్
ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టులో కాస్త ఊరట లభించింది. జానీ మాస్టర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కేవలం ఐదు రోజులు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం జానీ మాస్టర్‌కు ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం చంచల్ గూడా జైలులో జానీ మాస్టర్ ఉన్నారు. బెయిల్ మంజూరు అయిన నేపథ్యంలో 6న జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా.. అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కుంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు. అలాగే జానీ మాస్టర్‌ను కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలవగా.. నాలుగు రోజుల పాటు కస్టడీ విధిస్తూ రంగారెడ్డి కోర్టు తీర్పునిచ్చింది. దీంతో జానీమాస్టర్‌ను నాలుగు రోజుల పాటు నార్సింగ్ పోలీసులు విచారించారు. పోలీసుల కస్టడీలో బాధితురాలే తనను వేధింపులకు గురిచేసిందంటూ జానీ మాస్టర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే ఈ అంశానికి సంబంధించి జానీ మాస్టర్ భార్య సుమలత ఫిల్మ్ ఛాంబర్‌కు ఫిర్యాదు చేసింది. ఐదు సంవత్సరాలుగా నరకం అంటే ఏంటో తనకు చూపించిందని.. ఆత్మహత్యాయత్నం చేసుకునే వరకు తీసుకెళ్లిందని పేర్కొంది. తన భర్త జానీపై లేని పోనీ ఆరోపణలు చేసిన మహిళా కొరియోగ్రాఫర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు నేపథ్యంలో సుమలత నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వివరణ కోరింది. దీంతో వివరణ ఇచ్చేందుకు నిన్న (బుధవారం) ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ముందు సుమలత హాజరయ్యారు. మహిళా కొరియోగ్రాఫర్‌కు సంబంధించిన అన్ని ఆధారాలను ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి జానీ మాస్టర్ భార్య అందించారు. సుమలత దగ్గర నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులు వివరాలు

# వైవాహిక అత్యాచారం నేరం కాదు: కేంద్రం

న్యూఢిల్లీ,
వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే తగిన విధంగా శిక్షలు ఉన్నాయని వెల్లడించింది. ఇది చట్టబద్ధమైన అంశానికి మించిన సామాజిక సమస్య అని.. సమాజంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని తెలిపింది. అందుకే దీనిపై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు భాగస్వామ్యపక్షాలతో విస్తృత సంప్రదింపులు జరపాల్సిన అవసరముందని స్పష్టం చేసింది. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానం లో కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది.వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలంటూ సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలోకి రాదని.. అన్ని రాష్ట్రాలు లేదా ఇతర భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా దీనిపై ఓ నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది.

# సెల్‌టవర్ ఎక్కి విద్యార్థుల హల్‌చల్

-పీహెచ్‌డీ ప్రవేశాల్లో న్యాయం చేయాలంటూ నిరసన
- పురుగుల మందు తాగేందుకు యత్నం



హనుమకొండ చౌరస్తా
కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశాల్లో కేటగిరి-2 సెకండ్ లిస్ట్‌లో తమకు న్యాయం చేయాలని విద్యార్థులు మందా నరేష్, బోట్ల మనోహర్, బందీగా రాకేశ్, తిరుపతి నాయక్, సొరుపాక అనిల్.. సెల్‌టవర్ ఎక్కి హల్‌చల్ సృష్టించారు. గురువారం హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశ విద్యార్థులు మధ్యాహ్నం 3 గంటలకు యూనివర్సిటీలోని సెల్‌టవర్ ఎక్కి పురుగుల మందు బాటిళ్లతో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు న్యాయం చేయాలని అనేకసార్లు ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ, మంత్రులకు విన్నవించుకున్నప్పటికీ స్పందించడం లేదన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ఇన్‌చార్జి వీసీకి తమపై తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీహెచ్‌డీ ప్రవేశాల్లో అవకతవకలపై పోరాటం చేసి ప్రభుత్వం ప్రవేశాలకు అనుమతి ఇచ్చేలా ఒత్తిడి తెచ్చింది తామేనని, కానీ ఇప్పుడు తమకు అన్యాయం జరిగిందని వాపోయారు. పీహెచ్‌డీ సీట్ల పెంపు బాధ్యత రిజిస్ట్రార్‌కు అప్పగిస్తే, ఆ పని చేయకపోగా.. విద్యార్థులను మానసికంగా వేధిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న యూనివర్సిటీలో గొడవలకు దారితీసేలా ప్రవర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిజిస్ట్రార్ పనిచేస్తున్నారని తెలిపారు. తమకు సీటు ఇచ్చి న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు. ప్రవేశాలు కల్పించే వరకు పోరాడుతామని రిజిస్ట్రార్ మల్లారెడ్డిని హెచ్చరించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ మనోహర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ లాలూ, ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజులు వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు టవర్ దిగారు.

# క్రీడా యూనివర్సిటీతో అందరికీ శిక్షణ ఇప్పిస్తాం

(మొదటి తరువాయి)

సీఎం కప్ క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు అకాడమిని ప్రారంభించి క్రీడాకారులందరికీ శిక్షణ ఇస్తామని తెలిపారు. చదువే కాదు.. క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మతాలకు అతీతంగా దేశ ప్రతిష్ఠను పెంచేది క్రీడాకారులేనని సీఎం అన్నారు. ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో ఏషియన్ గేమ్స్ సహా ఇతర క్రీడలు నిర్వహించారు. అప్పుడు హైదరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారు. యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడుతుంటే ఎంతో బాధపడ్డాం. కానీ, ప్రస్తుతం క్రీడలకు హైదరాబాద్ హబ్‌లా మారేలా కృషి చేస్తున్నాం. బాక్సింగ్‌లో రాణిస్తున్న నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇచ్చి.. ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేశాం. గతంలో రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చిన క్రీడాకారుల కుటుంబాలను ఆదుకుంటాం. అండర్-17 క్రికెట్ టీమ్‌ను తెలంగాణ ప్రభుత్వం దత్తత తీసుకుంది. ఒలింపిక్స్‌లో భారత్ పరిస్థితిని యువత ఆలోచించాలి.



అందుకే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. కులం, మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కలిసే చోటు క్రీడా మైదానాలు మాత్రమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 25 ఏళ్ల కింద క్రీడల్లో హైదరాబాద్ దేశానికే ఆదర్శంగా నిలిచింది.. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడకారులను నిర్లక్ష్యం చేస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇచ్చి గౌరవించామన్నారు. ఇదే ఎల్బీ స్టేడియంలో వేలాది మంది అభిమానుల మధ్య నేను ప్రమాణస్వీకారం చేశాను. నాపై అప్పుడు ఎలాంటి అభిమానం చుపించారో.. ఇప్పుడు అదే అభిమానం చూపించడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో తెలంగాణ ని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం. గతంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలు జరిగేవి.. కానీ తెలంగాణ ఏర్పడ్డాక గత పదేళ్లలో క్రీడావ్యవస్థ దిగజారిపోయింది. చిన్నారులు మత్తు ముందుకు బానిసలు అవుతున్నారు. టాలెంట్ ఉన్నవాళ్లు ప్రతి గ్రామంలో ఉన్నారు.. వాళ్ళకి సరైన ప్రోత్సహం మేము అందిస్తాం. హైదరాబాద్ ఫుట్ బాల్‌కి తిరిగి పూర్వవైభం తీసుకొస్తాం. అండర్ -17 నేషనల్ ఫుట్ బాల్ టీమ్‌ని రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకుంటుంది.. వాళ్ళని అంతర్జాతీయ ప్లేయర్లుగా తీర్చిదిద్దుతాం. తెలంగాణలో త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని నిర్మించబోతున్నాం. కులమతాలకు అతీతంగా ఉండేవే క్రీడలు, క్రీడామైదానాలు. అందుకె పాడైపోయిన స్టేడియాలను సరికొత్తగా రేనోవేషన్ చేస్తున్నాం. త్వరలోనే ఎల్బీ స్టేడియాన్ని రేనోవేషన్ చేస్తాం. యువత మత్తు జోలికి పోకుండా.. క్రీడల్లోకి రావాలని కోరుతున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత అనుభవాలను ప్లేయర్లతో పంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. కష్టపడితే ఏదైనా సాధించొచ్చని ఆటగాళ్లకు సూచించారు. ఇందుకు తాను, ప్రధాని మోడీనే నిదర్శమని వ్యాఖ్యానించారు.

# వెనక్కి తగ్గిన మంత్రి కొండా సురేఖ

(మొదటి తరువాయి)

పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం. మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు. స్వశక్తితో మీరు ఎదిగిన తీరు నాకు ఆదర్శం. మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటున్నా. క్షమించండి' అంటూ సమంతకు ఎక్స్‌లో రీపోస్ట్ చేశారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తనపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో భావోద్వేగానికి గురైనట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆయనపై విమర్శలు చేసే క్రమంలో అనుకోకుండా ఓ కుటుంబాన్ని ప్రస్తావించినట్లు చెప్పారు. హనుమకొండలో ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు ఎవరిమీద వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. ఆ కుటుంబ సభ్యులు పెట్టిన పోస్టు చూసి చాలా బాధపడినట్లు తెలిపారు. ఏ విషయంలో నేను బాధపడ్డానో.. ఆ విషయంలో మరొకరిని నొప్పించానని తెలిసి వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నాను. నేను పడిన బాధ వేరేవాళ్ళు పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాను. అప్పుడే దీనిపై స్పందిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశాను. కేటీఆర్ విషయంలో మాత్రం తగ్గేది లేదు.. ఆయన క్షమాపణ చెప్పాల్సిందే. ఆయనే చేసిందంతా చేసి నన్ను క్షమాపణ చెప్పమనడం.. దొంగే.. దొంగా దొంగా అన్నట్లుగా ఉంది. కేటీఆర్ లీగల్ నోటీసుపై న్యాయపరంగా ముందుకెళ్తాం అని కొండా సురేఖ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్‌ని ఉద్దేశిస్తూ అక్కినేని ఫ్యామిలీతో ముడిపెడితూ.. కొండా సురేఖ సమంత విడాకుల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కింగ్ నాగార్జున తీవ్రంగా ఖండిస్తూ.. అబద్దాలుగా కొట్టిపారేశారు. తాజాగా సమంత కూడా ఇన్‌స్టా వేదికగా మంత్రికి సమాధానమిచ్చింది.

# జైళ్లలో ఖైదీలందరినీ సమానంగా చూడాలి

(మొదటి తరువాయి)

న్యాయస్థానం ఆదేశించింది. జైళ్లలో ఖైదీలను వారి కులంతో సంబంధం లేకుండా సమానంగా చూడాలనీ, కులం ఆధారంగా పనిని వేరు చేసే, కేటాయించే పద్ధతులను రద్దు చేయాలని తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఖైదీలను కులం ఆధారంగా విభజించటం, కులాన్ని బట్టి పని పంపిణీ, వారికి వేర్వేరు వార్డుల కేటాయింపు పద్ధతిని తప్పుబట్టింది. అలాంటి పద్ధతులను తొలగించటానికి జైలు ప్రొటోకాల్‌లో తక్షణ మార్పులను తప్పనిసరి చేస్తూ న్యాయస్థానం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఖైదీల పట్ల అసమానంగా ప్రవర్తించటానికి కులాన్ని కులాన్ని సమర్థించలేమని కోర్టు నొక్కి చెప్పింది. ఖైదీలందరికీ వారి కులాలతో సంబంధం లేకుండా, జైలు వ్యవస్థలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఆదేశించింది. మురుగు కాలువలు, ట్యాంకులు శుభ్రపర్చటం వంటి ప్రమాదకర పనులు చేయటానికి కొంత మంది ఖైదీలను వారి కులం కారణంగా అప్పగించటం అమానవీయం, అన్యాయమని వివరించింది. ఈ తీరును న్యాయస్థానం ఖండించింది. ఇలాంటి వివక్షాపూరిత పద్ధతులను కొనసాగించే రాష్ట్ర జైలు మాన్యువల్స్‌ను మూడు నెలల్లోగా సవరించాలని ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొన్నది. కులం ఆధారంగా స్వీపర్లను ఎంపిక చేయటం, శుభ్రపరిచే విధులను కేటాయించటాన్ని కూడా కోర్టు నిషేధించింది. ఇది వాస్తవ సమానత్వ ఉల్లంఘన అని వివరించింది. కాగా, జైళ్లలో కుల ఆధారిత వివక్షను పరిష్కరించటానికి పోలీసులు, జైలు అధికారులు చురుకుగా పని చేయాలనీ, ఇప్పటికే ఉన్న అసమానతలను సరిదిద్దటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. సామాజికవేత్తల హర్షం కొన్ని రాష్ట్ర జైలు మాన్యువల్స్‌లో తీవ్రంగా ఉన్న కుల ఆధారిత వివక్షను ఎత్తి చూపుతూ మహారాష్ట్రలోని కళ్యాణ్ నివాసి సుకన్య శాంత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ప్రతిస్పందనగా ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. జైలు వ్యవస్థలో కుల ఆధారిత వివక్షను నిర్మూలించటం, ఖైదీలందరి గౌరవం, హక్కులను నిర్ధారించటం కోసం ఈ తీర్పు ఒక ముఖ్య అడుగుగా పరిగణించబడుతుందని సామాజికవేత్తలు అంటున్నారు. కుల సమానత్వం, గౌరవం కోసం జరుగుతున్న పోరాటంలో ఈ తీర్పు ఒక ముఖ్య మైలురాయిని సూచిస్తుందనీ, ఏ వ్యక్తీ వివక్షకు గురి కాకూడదనే ఆలోచనను

# కొండా సురేఖపై క్రిమినల్ కేస్

(మొదటి తరువాయి)

కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో నాగార్జున కోరారు. శుక్రవారం నాగార్జున పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపే అవకాశం ఉంది. 'మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అసంబద్ధం. అబద్ధం' అని సినీ నటుడు అక్కినేని నాగార్జున ఇప్పటికే ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'రాజకీయాలకు దూరంగా ఉండే సినీప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోకండి.. సాటి మనుషుల వ్యక్తిగత జీవితాలను గౌరవించండి' అని సూచించారు. సురేఖ వ్యాఖ్యలను బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మంత్రి కొండా సురేఖ వాఖ్యలు తమ కుటుంబం పట్ల, చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమని, అబద్ధమని తేల్చిచెప్పారు. తక్షణమే ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన అసంబద్ధ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సినీనటుడు అక్కినేని నాగార్జున సతీమణి, నటి అకినేని అమల ఫిర్యాదుచేశారు. తన కుటుంబంపై సురేఖ అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాజకీయ వివాదాల్లోకి తమను లాగవద్దని, తన భర్త గురించి నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు.

# ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

(మొదటి తరువాయి)

లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులం తా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రైతులను పట్టించుకోకుండా బిచ్చగాళ్లను చేస్తామంటేఎవరూ ఊరుకోరని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తన వంతు న్యాయం చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

## స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత

(మొదటి తరువాయి)

చెబుతున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం వార్డులు, పంచాయతీల రిజర్వేషన్ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. రిజర్వేషన్ల పక్రియ కొలిక్కి వస్తేనే ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడే అవకాశం ఉంది. కులగణన పూర్తి చేసిన తరువాతే రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో కులగణన పూర్తయి, రిజర్వేషన్లు ఖరారయ్యాకే ఎన్నికలు జరగనున్నాయ్ణి

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

(మొదటి తరువాయి)

సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారం నాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.

## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి పాలన

(మొదటి తరువాయి)

అనుమతులు వచ్చిన చోట ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.. దీని కోసం రేవంత్ ప్రభుత్వం పచ్చని పొలాలు లాక్కుంటుందని ఆరోపణలు చేశారు. 'రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా.. లేక ముఖ్యమంత్రివా' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మూడు, నాలుగు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసి.. మిగిలిన 10 వేల ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బంగారం లాంటి పంట పండే భూముల్లో ఫార్మాసిటీ ఎందుకని నిలదీశారు. మూసీ సుందరీకణ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ' గరీబీ హఠావో' అంటే రేవంత్ కిసాన్ హఠావో' అంటున్నారని విమర్శలు చేశారు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని అడిగారు. వరంగల్ డిక్లరేషన్‌లో అసైన్డ్ భూములను పట్టా భూములు చేస్తానని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ముందు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించు.. రేవంత్‌కు మొట్టికాయలు వేసి హామీలు అమలు చేయించాలని కోరారు. బతుకమ్మ పండుగ వచ్చినా రైతుబంధు రాలేదని ఎద్దేవా చేశారు.రుణమాఫీ పేరుతో దేవుళ్లనూ రేవంత్ మోసం చేశారని ÷ర్ అయ్యారు. న్యాల్‌కల్ మండలంలో తలపెట్టిన ఫార్మాసిటీ భూ సేకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## సంక్షేమ పథకాల కోసమే డీజీటల్ కార్డులు

(మొదటి తరువాయి)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమేతమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 చోట్ల డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# 42వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**-ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన పరిశుభ్రతా కార్యక్రమం**



ప్రజా స్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ 42వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పురపాలక అధికారులు, స్థానిక నాయకుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమగాని శ్రీనివాస్ వార్డు ఇంఛార్జిగా పాల్గొని, పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై ప్రజలను అవగాహన కల్పించారు. సోమగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రతి వ్యక్తికి సంబంధించి ఉండాల్సిన ఒక ముఖ్య బాధ్యత. తమ పరిసరాలను పరిశుద్ధంగా ఉంచుకోవడం వలన కేవలం మన ఊరు మాత్రమే కాకుండా, మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. నీళ్లు నిల్వ ఉండకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు దూరంగా ఉంటాయి. ప్రతి ఒక్కరూ ఈ విషయాలను గమనించి, పరిశుభ్రతను తమ జీవితాల్లో భాగంగా చేసుకోవాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు తమ పరిసరాలను శుభ్రపరచడంలో ముందుకు వచ్చి స్వచ్ఛభారత్ లో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పరిశుభ్రతపై మరింత అవగాహన కలగడం, ప్రజల్లో చైతన్యం పెరగడం జరిగిందని కార్యసాధకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: స్థానిక ప్రజాప్రతినిధులు, శ్రేణి కార్యకర్తలు, సామాన్య ప్రజలు. ప్రధాన ప్రయోజనాలు: పరిశుభ్రత వలన వ్యాధులు తగ్గిపోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందించడం, సామాజిక పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం.

# కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్





**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

ప్రజా స్వేచ్ఛ కొమురవెల్లి. (అక్టోబర్ 3)

సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు. పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు. కొమురవెల్లి గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ నిర్వహించారు. మహాసభల సూచికగా సిపిఎం జెండాను మల్లారెడ్డి గారు గారు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం శాఖ మహాసభకు సార్ల యాదయ్య అరుట్ల దయానంద్ లు అధ్యక్షత వహించగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. సిసి బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని బయటకు తెచ్చి జన్ దన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేక మంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ఒకవైపున ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఉండడానికి ఇల్లు లేక చేతినిండా పనులు దొరకక అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక అవమానాలు పేద ప్రజలు భరిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలని భారత రాజ్యాంగం స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నిరుద్యోగ సమస్య ను పెంచి పోషిస్తుందని అన్నారు . రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తూ జెమి లి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసే పద్ధతి తీవ్రతరం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నప్పటికీ రైతులకు రెండు లక్షల వరకు బ్యాంకు రుణాలు మాఫీ చేయడం పూర్తి స్థాయిలో జరగలేదని రైతులకు రైతుబంధు డబ్బులు ఇప్పటి వరకు వేయడం లేదని దానితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రైతులకు రైతుబంధు డబ్బులు వేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రస్తుతం తన పద్ధతి మార్చుకోవాలన్నారు ఈ మహాసభ సందర్భంగా టిఆర్ఎస్ నుంచి మాతృ సంస్థ అయిన సిపిఎం పార్టీలోకి మేకల కృపాకర్ చేరారు ఈ సందర్భంగా ఆయనకు కండువా కప్పి మల్లారెడ్డి గారు పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం పార్టీ శాఖ మహాసభ కొమరవెల్లి గ్రామ నూతన కార్యదర్శిగా సార్ల యాదయ్య టెంపుల్ కార్యదర్శిగా అరుట్ల రవీందర్లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోషల్ మీడియా కొమురవెల్లి గ్రామ కన్వీనర్ గా ఆరుట్ల దయానందను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అత్తిని శారద తాడూరి రవీందర్ అరుణ్ కుమార్ మండల నాయకులు తేలు ఇస్తారు పుల్లంపల్లి సాయిలు తాడూరు మల్లేశం ధ్యాపజ్యోతి లింగంపల్లి మల్లయ్య సార్ల నరసింహులు పుట్ట అంజయ్య కొండ జనార్ధన్ నవీన్ రాజేశ్వర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గాంధీ భవన్లో "గాంధీజీ , మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి" వేడుకలు




ప్రజా స్వేచ్ఛ

ఈ రోజు గాంధీ భవన్లో "గాంధీజీ మరియు మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి" వేడుకలు ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అనుబంధ విభాగం లీగల్ సెల్ మరియు ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ విభాగం చైర్మన్ అశోక్ గౌడ్ గారు ఘనంగా నిర్వహించారు...???? మీడియా సమావేశం లో మాట్లాడుతూ... గాంధీజీ , లాల్ బహుదూర్ శాస్త్రి గార్ల స్ఫూర్తితో వారి ఆశయాల, ఆచరణ , ఆలోచనలను అనుసరిస్తూ... ప్రజలకు , తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటాము... ప్రజల యొక్క సమస్యలను ఒక మంచి వాతావరణంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తాం... ముఖ్యంగా నేడు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రతిపక్షాలు చేస్తున్న " హైడ్రా" పై చేస్తున్న హైడ్రామా అంతా ఇంత కాదు... ప్రజా ప్రభుత్వాన్ని అండగా ఉంటాము హైడ్రా పై ప్రజల్లో ఉన్న అపోహలను, అనుమానాలను తొలగించేందుకు అవసరమైతే మా లీగల్ టీం ప్రజల మధ్యకి వెళ్లి వారికి సెమినార్ల ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తాం.. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని పేద ప్రజలు కేసులో ఇరుక్కుని సమస్యలు పాలు కాకుండా చర్యలు తీసుకుంటామని అశోక్ గౌడ్ గారు మీడియా సమావేశం ద్వారా తన టీమ్ తో ప్రజలకు సందేశం ఇచ్చారు.. దాసరి శ్రీనివాస్

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ చర్చి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలియజేశారు**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# వీల్ ఛైర్ పంపిణీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..



ప్రజా స్వేచ్ఛ// ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి:

అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న దేవాపూర్ కు చెందిన ఠాకూర్ దుర్గాప్రసాద్ కు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ తన క్యాంపు కార్యాలయంలో వీల్ చైర్ ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పేదల పెన్నిధి గడ్డం వినోద్ ఎప్పుడు అండగా వుంటారని, ముఖ్యంగా మానసిక వికలాంగులకు అంగవైకల్యం ఉన్న వారికి నేను ఉన్నానని ఎమ్మెల్యే భరోసా కల్పిస్తున్నారు.

# డిజిటల్ సర్వే కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి...**




ప్రజా స్వేచ్ఛ/ ఆర్సీ :-

18 వ వార్డు ఆర్యవైశ్య సమాధి దగ్గర కుటుంబ డిజిటల్ సర్వే కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దొంతి మాధవ రెడ్డి హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపాలిటీ కమిషనర్, వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి,టి పి సి సభ్యులు పెండం రాము, తక్కలపల్లి రవీందర్ రావు, పోల్ వేముల సాంబయ్య గౌడ్,కౌన్సిలర్ ఎలగంటి విజయ్, కుమార్. చింతల సాంబ రెడ్డి,మార్కెట్ చైర్మన్ పాలై శ్రీనివాస్,గంధం నాగేందర్ టౌన్ అధ్యక్షులు బత్తిని రాజేందర్,అధ్యక్షులు నూనె పద్మ,ములకల వినోద సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసులు,

**-10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం. వాటి విలువ: 4,30,000/-**





ప్రజా స్వేచ్ఛ/-మహబూబాబాద్

గురువారం ఉదయం మహబూబాబాద్ టౌన్ ఎస్ హెచ్ ఓ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకు, ఎస్ ఐ బి .విజయ్ కుమార్ వారి సిబ్బందితో మహబూబాబాద్, సాలార తండ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై కురవి నుండి వస్తూ, పోలీస్ వారిని చూసి బండిని రోడ్ పక్కకు పడివేసి, పారిపోతుండగా అతన్ని గమనించిన పోలీసులు వెంటపడి పట్టుకొని విచారించగా తన పేరు ధరావత్ భావ్ సింగ్ తండ్రి:భద్రు, వయసు:27సం.లు, కులం:లంబాడ, వృత్తి:కూలి, గ్రామం: ధరావత్ తండ, ం నారాయణపూర్, కురవి మండలం, మహబూబాబాద్ జిల్లా అని చెప్పి తను గత కొద్ది నెలల నుండి మహబుబాబాద్ ప్రభుత్వ హాస్పిట్ లో, నెహ్రూ సెంటర్ లో, కురవి వీరబద్ర స్వామి గుడి వద్ద మరియు చుట్టు పక్కల తాళం వేసిన 10 మోటార్ సైకల్ లను దొంగిలించి, వాటిలో 6 మోటార్ సైకిల్ లను తక్కువ ధరకు అమ్ముకున్నాడు. ఇంకా తన వద్ద 4 మోటార్ సైకిల్ లు ఉన్నాయి. ఇట్టి నిందుతుని నుండి మోటార్ సైకిల్ లను కొన్న 6 గురు వ్యక్తులను కూడా అరెస్ట్ చేయనైనది. సదరు నిందుతున్ని భార్య గత కొన్ని నెలల క్రితం వదిలి పెట్టి పోయినందున, ఈ పని చేయకుండా, దొంగతనాలకు అలువాటుపడి బైక్ లను దొంగతనం చేసి, వాటిని అమ్మి వచ్చే డబ్బులతో త్రాగి జల్సాలు చేస్తున్నాడు.

**పోలీస్ వారి హెచ్చరిక**

దొంగల నుండి లేక కొత్త వ్యక్తుల నుండి లేక అపరచితులనుండి తక్కువ ధరకు మోటార్ సైకిల్ వస్తున్నాయి అని దురాశ తో ఎవరైనా దొంగ వస్తువులను కొనుగోలు చేస్తే వారి పై చట్ట రిత్య చర్య తిసుకోనబడును. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సీఐ, ఎస్.ఐ మరియు సిబ్బందిని రివార్డ్ లతో అభినందించనైనది.

## వీల్ చైర్ పంపిణి చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..



**ఆదిలాబాద్/** ప్రజా స్వేచ్ఛ/

అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న దేవాపూర్ కు చెందిన ఠాకూర్ దుర్గాప్రసాద్ కు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ తన క్యాంపు కార్యాలయంలో వీల్ చైర్ ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.పేదల పెన్నిధి గడ్డం వినోద్ ఎప్పుడు అండగా వుంటారని,ముఖ్యంగా మానసిక వికలాంగులకు అంగవైకల్యం ఉన్న వారికి నేను ఉన్నానని ఎమ్మెల్యే భరోసా కల్పిస్తున్నారు.

## డిజిటల్ సర్వే కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి...**




ప్రజా స్వేచ్ఛ/నర్సంపేట ఆర్సీ :-

18 వ వార్డు ఆర్యవైశ్య సమాధి దగ్గర కుటుంబ డిజిటల్ సర్వే కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దొంతి మాధవ రెడ్డి హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపాలిటీ కమిషనర్, వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి,టి పి సి సభ్యులు పెండం రాము, తక్కలపల్లి రవీందర్ రావు, పోల్ వేముల సాంబయ్య గౌడ్,కౌన్సిలర్ ఎలగంటి విజయ్, కుమార్. చింతల సాంబ రెడ్డి,మార్కెట్ చైర్మన్ పాలై శ్రీనివాస్,గంధం నాగేందర్ టౌన్ అధ్యక్షులు బత్తిని రాజేందర్,అధ్యక్షులు నూనె పద్మ,ములకల వినోద సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ల దొంగను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసులు,

**-10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం. వాటి విలువ: 4,30,000/-**





ప్రజా స్వేచ్ఛ/
**-మహబూబాబాద్**

గురువారం ఉదయం మహబూబాబాద్ టౌన్ ఎస్ హెచ్ ఓ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకు, ఎస్ ఐ బి .విజయ్ కుమార్ వారి సిబ్బందితో మహబూబాబాద్, సాలార తండ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై కురవి నుండి వస్తూ, పోలీస్ వారిని చూసి బండిని రోడ్ పక్కకు పడివేసి, పారిపోతుండగా అతన్ని గమనించిన పోలీసులు వెంటపడి పట్టుకొని విచారించగా తన పేరు ధరావత్ భావ్ సింగ్ తండ్రి:భద్రు, వయసు:27సం.లు, కులం:లంబాడ, వృత్తి:కూలి, గ్రామం: ధరావత్ తండ, ం నారాయణపూర్, కురవి మండలం, మహబూబాబాద్ జిల్లా అని చెప్పి తను గత కొద్ది నెలల నుండి మహబుబాబాద్ ప్రభుత్వ హాస్పిట్ లో, నెహ్రూ సెంటర్ లో, కురవి వీరబద్ర స్వామి గుడి వద్ద మరియు చుట్టు పక్కల తాళం వేసిన 10 మోటార్ సైకల్ లను దొంగిలించి, వాటిలో 6 మోటార్ సైకిల్ లను తక్కువ ధరకు అమ్ముకున్నాడు. ఇంకా తన వద్ద 4 మోటార్ సైకిల్ లు ఉన్నాయి. ఇట్టి నిందుతుని నుండి మోటార్ సైకిల్ లను కొన్న 6 గురు వ్యక్తులను కూడా అరెస్ట్ చేయనైనది. సదరు నిందుతున్ని భార్య గత కొన్ని నెలల క్రితం వదిలి పెట్టి పోయినందున, ఈ పని చేయకుండా, దొంగతనాలకు అలువాటుపడి బైక్ లను దొంగతనం చేసి, వాటిని అమ్మి వచ్చే డబ్బులతో త్రాగి జల్సాలు చేస్తున్నాడు.

**పోలీస్ వారి హెచ్చరిక**

దొంగల నుండి లేక కొత్త వ్యక్తుల నుండి లేక అపరచితులనుండి తక్కువ ధరకు మోటార్ సైకిల్ వస్తున్నాయి అని దురాశ తో ఎవరైనా దొంగ వస్తువులను కొనుగోలు చేస్తే వారి పై చట్ట రిత్య చర్య తిసుకోనబడును. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సీఐ, ఎస్.ఐ మరియు సిబ్బందిని రివార్డ్ లతో అభినందించనైనది.

# మూఢత్వ, మూర్ఖత్వ ప్రచారమే కళల లక్ష్యం

ప్రజా స్వేచ్ఛ

'కళ వివేచనను చంపితే, హేతువాదంల్ల వివేచనను పురికొల్పుతుంది" మొదటి మానవుడు ముఖ్యంగా కష్టజీవి. పగలంతా కష్టపడి ఆ కష్టాన్ని మర్చిపోవడానికి, సేద తీరడానికి తనకు వచ్చిన రీతిలో, నచ్చిన రీతిలో కూనిరాగాలు తీసుకుంటూ మొట్టమొదట ఏదో ఒక లయతో పాటలు పాడుకున్నాడు. ఆ రోజుల్లో అతని ఉద్దేశం తన కష్టాన్ని మర్చిపోవడానికి,మానసికానందం పొందడానికే. ఆ తర్వాత సమాజంలో మతాలు ఉనికిలోకి వచ్చిన తరువాత మత నియమాలను, మతాచారాలను ప్రజల్లో వ్యాపింప జేయడానికి కొందరు స్వార్థపరులు, మతాలతో బతికే పరాన్నభుక్కులు. కళను మత ప్రచారానికి వాడటం ప్రారంభించారు. గానకళ తో మొదలైన ఈ కళా పోషణ తోలుబొమ్మలాట నుండి పురాణాలను, ఇతిహాసాలను అందులోని కథలను వివిధ రూపాలుగా ప్రచారం చేయడానికి ఉపయోగపడింది. తోలుబొమ్మలాటలు, యక్షగానాలు, చిందు బాగోతం, భరతనాట్యం కూచిపూడి, తెలంగాణలో చిరుతలదృశ్య రూపకం, శారదకాంద్ర కథలు,బుర్ర కథలు,

ఆ తర్వాత వచ్చిన పురాణాల నుండి ఇతిహాసాల నుండి కథలను తీసుకొని వస్తున్న సినిమాలు, ప్రస్తుతం వస్తున్న సీరియల్స్ అన్నియు మత గ్రంథాలను, మత గ్రంథాలలోని పాత్రలను దేవుళ్ళుగా వారి అకృత్యాలను వారి చర్యలను లీలలుగా మహోన్నత ఆదర్శ మూర్తులుగా కీర్తించటం తోనే సరిపెట్టుకున్నాయి. అవి చూసి నిరక్షరాస్యులైన ప్రజలు అవి నిజమనుకొని, గతంలో దేవుళ్ళు రాక్షసులు ఉండేవారని భ్రమపడి వాటికి గుళ్ళు, గోపురాలు కట్టి పూజలు జరిపిస్తున్నారు. దేవతలు మంచివారని, రాక్షసులు చెడ్డ వారని ఒక అభిప్రాయాన్ని ప్రజల్లో వ్యాపింపజేశారు. ఏ కళ చూసినా, కూచిపూడి నాట్యం భరతనాట్యం పాటలు కూడా మన పురాణాలనుండి విషయాన్ని తీసుకొని పాటల రూపంలో ప్రదర్శించడం. తోలుబొమ్మలాట చిందు భాగవతం యక్షగానాలు పద్య నాటకాలు సినిమాలు ఏవి పరిశీలించిన అన్ని కూడా మూఢత్వం ప్రచారమే చేశాయి. ఇప్పటికీ కల్పితగాతలైన మత గ్రంథాల మత్తు ఇంకా ప్రజలను వదల లేదు. ఈ మత్తు వేల సంవత్సరాల నుండి కొనసాగుతూ వస్తున్నది. కళా పోషణ, కళారాధన,కళల ప్రోత్సాహం అనే ముసుగులో మత గ్రంథాలను అందలి పాత్రల యందు ఆరాధనాభావాన్ని, లేని ఔన్నత్యాన్ని ప్రజల్లో ప్రచారం చేయుటకు, మత గ్రంథాల కల్పిత కట్టుకథలను నిజమని భావించుటకు ప్రజల్లో ప్రచారం చేసి వారిని మూఢత్వంలో ఉంచడానికే సహాయపడ్డాయి. "ఏ కళ చూసినా ఏమున్నది గర్వకారణం? సకల కళల పరమార్థం మత మూఢ,మూర?త్వ ప్రచారమే" కళల లక్ష్యం కేవలం మూఢత్వ, మూర?త్వ, ప్రచారం మాత్రమే. కళలు కేవలం కాలక్షేపానికి వినోదానికి మాత్రమే చూడాలి.ఇంతవరకు కళల వల్ల మూఢత్వ ప్రచారమే జరిగింది. కానీ మానవవాదం పట్ల మరియుఏ విధమైన వైజ్ఞానికాభివృద్ధి సాధించలేదు. ఏ కళ ఏ కాలంలో కూడా ప్రజల కోసం, ప్రజాసంక్షేమం కోసం,సామాజిక చైతన్యం కోసం సాధించలేదు. ఏ కళ అయినా మత అజ్ఞానం, మూర?త్వం, మూఢత్వం ప్రజల్లో వ్యాపింప జేయడానికి,వారిలో ఉన్న మూఢత్వం యథాతథంగా ఉంచడానికి, అవసరమైతే



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

పెంచడానికి సహాయపడ్డాయి. కార్ల్ మార్క్స్ ఏమన్నాడు? "ప్రజలకు నిజమైన ఆనందాన్ని అందివ్వాలంటే భ్రమలు కల్పించే మతాన్ని రద్దుచేయాలి.భ్రమలు పోవాలని కోరడమంటే,ఆ భ్రమలు కలిగించే పరిస్థితుల్ని మనం మార్చుకోవాలి!" అని! కళలు వారి వారి అభిరుచుల మీద,ఉద్వేగాల మీద భ్రమల మీద, గతంలో పాతుకుపోయిన గడ్డ కట్టిన మత సిద్ధాంతాలు, మత గ్రంథాల పాత్రల అసంబద్ధ, అసహజ చిత్రీకరణకు మాత్రమే ఉపయోగపడ్డాయి. వాటికి సత్యం, జ్ఞానం అవసరం లేదు. ప్రతి మనిషిలో ఒక కళ ఉంటుంది. ఏదైనా ఒక విషయంలో మంచి ప్రతిభ, నైపుణ్యం కనబరిస్తే దాన్ని కళ అంటారు. కొందరిలో ఎన్నోరకాలైన ప్రతిభానైపుణ్యాలు ఉంటాయి. ఉదాహరణకి ఒక్కరికి నాట్యం లో నైపుణ్యం ఉందనుకోండి ఈ విధంగా అట్టి విషయంనకు సంబంధించిన నాట్య కళాకారుడు అని అంటారు. అర్థం చేసుకోవడం కంటే ఆరాధించడమే కళాకారుల ప్రవృత్తి. కళలు వివేచనను చంపుతున్నాయి కాబట్టే ఆ పనిని సమర్థవంతంగా చేయదలచుకున్న మతం వివేచనను నిర్మూలించడానికి ఇప్పటిదాకా వినియోగించుకున్నది. కళలను ప్రదర్శించే వాళ్లను కళాకారులు అంటారు. వాటిని ప్రజల్లో ప్రచారం చేయడానికి ప్రోత్సహించే వారిని కళాపోషకులు, కళారాధకులు అంటారు. కళలు మనిషికి ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, మానసికానందంతో పాటు సామాజిక స్పృహ కూడా ప్రతిబింబించే విధంగా ఉండాలి. కానీ కళలు దృశ్య రూపకమైనవన్నీ కూడా అజ్ఞానాన్ని పెంచేవే. ఒక్క కళారూపాన్ని ప్రదర్శిస్తే చాలు ప్రభుత్వం నుండి ఎన్నో బహుమతులు, బిరుదులు, సత్కారాలు, సన్మానాలు ప్రజల్లో వారికి సెలబ్రిటీల హోదా.కానీ నిజంగా శ్రమించే రైతుకు మాత్రం ఏ అవార్డులు,ఏ బిరుదులు ల దొరకవు.ఇదే మన సామాజిక తీరు. ఒక్క పాట పాడి రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. సినిమా పాటలు పాడిన వారు పద్మశ్రీ పద్మ విభూషణ్ అందుకున్న వారెందరో ఉన్నారు. సినిమా నటులకున్న విలువ ప్రజాక్షేత్రంలో ఎవరికీ లేదు. వారికి నట చక్రవర్తి, నటసామ్రాట్,నటభూషణ, నటరత్న, మెగాస్టార్ లాంటి బిరుదులు ఎన్నో ఉంటాయి.వారు చేయి తిప్పినా, కాలు కదిపినా మైమరచిపోయే జనాలు ఉన్నారు. అంటే సినిమా కళకు ప్రజల్లోఎంత పిచ్చి అజ్ఞానం, అమాయకత్వం ఉందో మనం గ్రహించ వచ్చు అన్ని కాలాలలో, అన్ని కళలు ప్రజలను అజ్ఞాన బాట పట్టించాయి. మతాల మౌఢ్యం లోనే ఉంచాయి. వాస్తవ విషయాలు, వైజ్ఞానిక విషయాలను ప్రజలకు తెలియకుండా జాగ్రత్తపడ్డాయి. మత నమ్మకాలను, ఆచారాలను సంప్రదాయాలను కళల ద్వారా అభివ్యక్తం చేయడంలో విజయం సాధించాయి.నిజానికి దేవాలయాలు వాటి లోపలి వెలుపలి దేవతా విగ్రహాలు అన్ని కళాఖండాలే. కానీ అవన్నియు మతజాఢ్యాల మచ్చుతునకలే. అవి అబద్దాలను, అవాస్తవాలను అవే నిజాలని ప్రచారం చేశాయి.ప్రజలందరినీ భ్రమ లో ఉంచాయి. మత గ్రంథాలలోని, పురాణాలలోని, ఇతిహాసాలలోని కథలను వాటికి రంగులు, హంగులు సమకూర్చి, సంగీతం, సాహిత్యం తో దానికి మెరుగులు దిద్ది ప్రజల్లోకి వదులుతున్నారు. నిజానికి మత గ్రంథాల్లోని కథలు నిజంగా జరిగినవి కాదు.అవి అప్పటి వారు ఊహించిన తాత్కాలిక ప్రయోజనానికి సంబంధించిన కథలు తప్ప అన్ని కాలాలకు అన్ని సమాజాలకు పనికిరాని కథలు. ఇప్పటివరకు ఏ కళ కూడా వాస్తవాలను ప్రజల ముందు ఉంచలేకపోయాయి. ఏ ఒక్క మనిషిని వైజ్ఞానిక దృక్పథం వైపు నడిపించిన దాఖలాలు లేవు. ఏ శాస్త్రవేత్త ఆవిష్కరణలను కళారూపంలో ప్రజలకు తెలియజేయలేక పోయాయి. కొంతకాలం నుండి సాంఘిక సినిమాలు, సామాజిక ఇతివృత్తముతో సినిమాలు వచ్చాయి కానీ అందులో కూడా మతప్రచారమే. నేటి వస్తున్న సీరియల్స్ లో కూడా మతం లేని సీరియల్స్ లేనేలేవు కళలు దోపిడీదారులకు, స్వార్థపరులకు ప్రజా వంచకులకు మోసకారులకు లాభదాయకంగా పరిణమించాయి ప్రజలను ప్రశ్నించనీయకుండా, మత అజ్ఞానంలో ఉండిపోవడానికి, మతాల ఉనికి కాపాడటానికి మనుషుల మధ్య అంతరాలు, పగలు, ప్రతీకారాలు ద్వేషాలు కలిగించడానికే తప్ప, మంచిని బోధించ లేకపోయాయి. తత్ఫలితంగా ప్రజలు వేల ఏళ్లనాటి అజ్ఞాన, మూర? భావజాలం లోనే ఉండిపోయారు. మతాధికారులు చెప్పిన ధర్మమే ధర్మ మనీ, మతాధికారులు సూచించిన న్యాయమే న్యాయమని, ప్రజలు విశ్వసించి వాటి ప్రచారానికే తమ యొక్క కళలను ఉపయోగించారు. ప్రస్తుతం సినిమాల సీరియల్స్ లో హింస, దౌర్జన్యం, ప్రేమ ప్రధాన అంశాలుగా ప్రజలను మరింత క్రూరులుగా హింసాత్మక పరులుగా తయారుజేస్తున్నాయి. అందుకే చంపుకోవడం, ఆత్మహత్య చేసుకోవడం ప్రేమ హత్యలు పరువు హత్యలు కులహత్యలు జరుగుతున్నాయి.......

అడియాల శంకర్, అధ్యక్షులు, తెలంగాణ హేతువాద సంఘం.

# ఆరేపల్లి ఏడుకొండలు కు ఆర్థిక సహాయం అందజేత

ప్రజా స్వేచ్ఛ/

**-గౌరవనీయులైన సభ్యులందరికీ శుభోదయం నమస్కారం.**

కొద్ది రోజుల క్రితం మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమం గురించి వివరంగా రాయడం జరిగింది. ఆ వృద్ధులు ఒక రేకుల షెడ్డులో పడుతున్న ఇబ్బందులు చూసి మనసు ద్రవించిపోతుం ఆరేపల్లి ఏడుకొండలు అనే ఒక సామాన్యమైన వ్యక్తి నానా కష్టాలను ఎదుర్కొంటూ ఆశ్రమ నిర్మాణానికి నడుం కట్టాడు ఆర్థిక వనరులు లేకుండా ఏ కార్యక్రమమూ ముందుకు సాగదు. ఎవరికైనా ఆర్థిక సహాయం అందించవలసిన అవసరం వస్తే ముందు నేను స్పందించి తర్వాతనే మెసేజ్ పెట్టడం జరుగుతుంది.నా స్థాయికి మించి నేను ఒక లక్ష రూపాయలు ఈ ఆశ్రమ నిర్మాణానికి అందించటం జరిగింది.అలాగే మరికొందరు మహానుభావులు విషయం తెలిసిన వెంటనే తమ సహాయ సహకారాలు అందించారు. మన వ్యక్తులే కాకుండా ప్రముఖ నటులు రచయిత దర్శకులు శ్రీ తనికెళ్ళ భరణి గారు ఆశ్రమ పరిస్థితి చూసి తమవంతుగా 25000 క్యాష్ అలాగే 25000 ఫోన్ పే చేయడం జరిగింది. అలాగే మన కులరత్నం గౌరవనీయులు ఆశ్రమ నిర్మాణానికి పెద్ద ఎత్తున తమ సహకారాన్ని అందించారు. ఇప్పటివరకు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

స్పందించిన ప్రతి ఒక్కరికి నా మనఃపూర్వక ధన్యవాదములు అభినందనలు శతకోటి వందనములు. దయచేసి అందరూ పెద్ద మనసుతో ఆలోచించండి.తలా ఒక చేయి వేస్తే ఆశ్రమ నిర్మాణం పూర్తవడానికి ఎక్కువ సమయం పట్టదు.మన గ్రూప్ లో ఇంకా ఎందరో ప్రసిద్ధి చెందిన వ్యక్తులు ఉన్నారు.కోట్లకు పరుగెత్తిన వ్యాపారవేత్తలు, ఉన్నత స్థాయిలో ఉన్న ఉద్యోగస్తులు, ఆర్థికంగా లోటులేని ప్రముఖులు,ఇంకా చెప్పాలి అంటే అన్ని విధాల ఆర్థికంగా బలమైన వారు చాలామంది ఉన్నారు.వారందరూ స్పందిస్తే ఈ ఆశ్రమ నిర్మాణం చాలా త్వరితగతిన పూర్తి అవుతుంది. ఆశ్రమాన్ని నడిపిస్తున్న వ్యక్తి నా బంధువు కాదు.కానీ అతను చేస్తున్న కార్యక్రమం అతను చేస్తున్న సేవ మామూలు సేవ కాదు. అది అందరికీ సాధ్యం కాదు. అందుకే నా పూర్తి సహకారాన్ని అతనికి అందిస్తున్నాను. మీరందరూ చాలా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉంటారు.మన కులస్తుడు మన ఆడపడుచు పేరు మీద నడిపిస్తున్న ఒక వృద్ధాశ్రమం.దీనికి మీ సహాయ సహకారాలు చాలా అవసరం. దయచేసి స్పందించని వారందరూ తమకు తోచిన విధంగా ఈ ఆశ్రమ నిర్మాణానికి దోహదపడి ఆ వృద్ధుల ఆశీస్సులను పొందండి పుణ్యం పురుషార్థం రెండు దక్కుతాయి. మరొక్కసారి మీ అందరికీ చేతులు జోడించి నమస్కరిస్తూ విజ్ఞప్తి చేస్తున్నాను.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ చర్చి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలియజేశారు**

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో విడో బేబీ కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయం

-ప్రతి నెల 25 కేజీల బియ్యం పంపిణీ
-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




ప్రజా స్వేచ్ఛ/ బ్యూరో ఖమ్మం :
యాస బేబీ భర్త దశదినకర్మలు రేపు అశ్వాపురంలో జరుగుతున్నాయి. యాస బేబీ భద్రాచల ప్రాంతానికి చెందినవారు.వారి భర్త దశదినకర్మలకుగాను 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగినది.అలాగే ప్రతినెలా 25 కేజీల బియ్యం వారి కుటుంబానికి ఇస్తామని చెప్పడం జరిగింది సఖి జాతీయ మహిళా మండలి లో పనిచేస్తున్న సోదరీమణుల కుటుంబంలో ఏ ఆపద వచ్చిన సఖి జాతీయ మహిళా మండలి ఆదుకుంటుందని,ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన కుటుంబ పెద్దవలె వారి కష్టాలు తీర్చి వారికి వెన్ను దన్నుగా నిలబడుతుందని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.సఖి జాతీయ మహిళా మండలి పేదవారిని, వృద్ధులను, అనాథ బాల బాలికల ను ఆదుకుంటుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ పూజారి జ్యోతి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జన్నా స్వర్ణలత,జిల్లా జాయింట్ సెక్రటరీ గైని లక్ష్మీబాయి,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యాశం, ఈశ్వరమ్మ,స్టేట్ జాయింట్ సెక్రటరీ కుంజా రమాదేవి,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భూక్యా హేమలత, జిల్లా కమిటీ సభ్యురాలు జమున తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ గోపిషెట్టి నిరంజన్ ను కలిసిన ఆర్టీఐ కమిటీ



ప్రజా స్వేచ్ఛ/హైదరాబాద్:
బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, బీసీ కమిషన్ మెంబర్ తిరుమలగిరి సురేందర్ లను ఖైరతాబాద్ లోని వారి ఆఫీసులో ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీసీ కమిషన్ చైర్మన్ ని కోరారు. అక్టోబర్ నెల చివరలో నిర్వహించే ఆర్టీఐ ఆవిర్భావ వేడుకలకు మరియు అవగాహన సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు.రాష్ట్రంలో ప్రజలకు, విద్యార్థులకు ఆర్టిఐ అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాలని, దీనికి మీ సహాయ సహకారాలు కావాలని విన్నవించారు. దీనికి ఆయన ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పెట్టడం ప్రజలకు ఆర్టీఐ గురించి వివరించే కార్యక్రమం పెట్టడం చాలా బాగుంటుందని ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ బృందం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 2 రోజుల్లో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ప్రజా స్వేచ్ఛ/ బ్యూరో ఖమ్మం :
డీఎస్సీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఎస్.జి.టి. పోస్టుల అభ్యర్థుల కోసం 8 బృందాలు,ఎస్.ఏ.పోస్టుల అభ్యర్థుల కోసం 6 బృందాలు ఏర్పాటు ఆయన చేసినట్లు తెలిపారు.డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, ఖమ్మం జిల్లా పరిధిలో ఎస్.జి.టి.508,స్కూల్ అసిస్టెంట్లు 855,ఎల్.పి.49,పిఈటి లు 30 మంది మొత్తం 1442 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని,వీరి సర్టిఫికెట్లను అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి 2 రోజులలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ,మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

-ఎస్ బి ఐ టి సంస్థల అధినేత ఆర్జేసి కృష్ణ




ప్రజా స్వేచ్ఛ/ బ్యూరోఖమ్మం
ఇటీవల సంభవించిన వరదల కారణం గా సర్వస్వం కోల్పోయిన మున్నూరు కాపు కులస్తుల కు తన ఆధ్వర్యం లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చి న నిత్యావసర వస్తువులను మున్నూరు కాపు సంఘం ప్రముఖులు గుండాల కృష్ణ గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు.కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం,కార్పొరేటర్లు తోట గోవిందమ్మరామారావు, మాటేటి అరుణనాగేశ్వర రావు,బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,కనకం జనార్ధన్,బి ఆర్ ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటే టి కిరణ్,యర్రా అప్పారావు,బిజెపి నాయకులు జంగిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను జయప్రదం చేయండి

-పూర్వ పిడిఎస్యు నాయకులు జనార్దన్ రాజ్,సోమారపు ఐలయ్య




ప్రజా స్వేచ్ఛ/న్యూస్ -తొర్రూర్
పిడిఎస్యు తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనార్దన్ రాజ్,ఐలయ్య మాట్లాడుతూ అక్టోబర్ 4వ తారీఖున మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఐటిడిఏ భవన్ లో జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.జార్జిరెడ్డి ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థుల పక్షాన,పీడిత తాడిత ప్రజల పక్షాన నిలబడి నేటికీ 50 వసంతాలు పూర్తిచేసుకుని పరలోత్సవ జరుపుకుంటున్న సందర్భంగా నేటి సభలో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ పిడిఎస్యు నాయకులు నారాయణ ,ఉమా తదితర నాయకులు పాల్గొన్నారు

## బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్న

-సిద్దు యువసేన



ప్రజా స్వేచ్ఛ/
/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ మటూర్ గ్రామంలో ఉన్న బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ఇటీవల సిద్దు యువసేన మిర్యాలగూడ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సిద్దు యువసేన ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపతో జనాలు సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు విస్తారంగా పండాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా పూజలు చేశారు.ఈ సందర్భంగా సిద్దు యువసేన ప్రతినిధులు మాట్లాడుతూ, “బంగారు మైసమ్మ తల్లి దీవెనలు అందరిపైన ఉండాలని, అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నాను. ఈ ప్రాంత ప్రజలకు మంచి పంటలు, ఆర్థిక సిరులు చేకూరాలని ప్రార్థించాం” అని చెప్పారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో సిద్దు యువసేన సభ్యులు పాల్గొని అమ్మవారికి తమ విధేయతను చాటుకున్నారు.

## వైభవంగా దుర్గామాత ప్రతిష్టాపన




ప్రజా స్వేచ్ఛ/ ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి:
మంచిర్యాల జిల్లా మందమరి మండలం ఆదిల్పేట్ గ్రామంలో ఆదిలక్ష్మి వైభవ శాలిని అఖిలాండేశ్వరి బ్రహ్మ పరమేశ్వరి అయినటువంటి దుర్గామాత ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది.ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదిల్పేట్ లో ఉన్న భక్తులు మాట్లాడుతూ మేము ఎంతో కాలం నుంచి దుర్గామాతను పూజిస్తూ..మా గ్రామంలో ప్రతిష్టిస్తూ ఆ తల్లి యొక్క ఆశీర్వాదాలు, ఆమె ఆశీస్సులు అందుకుంటూ మేము ఆమె భక్తులుగా ఆ చల్లని తల్లి ఆశీస్సులు అందుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చల్లగా ఉంచి సౌభాగ్యాలు కలిగించమని ఆ తల్లిని వేడుకుంటున్నామని తెలిపారు.

## డైల్ 100 కి సెప్టెంబర్ నెలలో 5,511 కాల్స్ పోలిస్ కమీషనర్ సునీల్ దత్



ప్రజా స్వేచ్ఛ/ బ్యూరో ఖమ్మం :
సమాజంలో పెరిగిపోయిన నేర ప్రవృత్తి నేపథ్యంలో ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ ధ్యేయంగా ఏర్పాటైన డైయిల్-100 కు సెప్టెంబర్-2024 నెలలో 5,511 కాల్స్ వచ్చాయని వీటిపై 81 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేశామని, వీటిలో మహిళలపై వేధింపులు 2, దొంగతనాలు 9,సాధారణ ఘాతలు 26,యాక్సిడెంట్లు 11, అనుమానస్పద మరణాలు 10,ఇతర 23 అని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఐపీఎస్ ఒక ప్రకటనలో కేసులు తెలిపారు.కొంత మంది వ్యక్తులు డయల్ 100 పై అవగాహన లేకపోవటం వలన ఫేక్ కాల్స్ చేస్తున్నారని,అలా చేయవద్దని,అత్యవసర పరిస్థితిలలో మాత్రమే డైల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సహాయం అన్ని వేళ్ళలలో 24x7 పొందవచ్చనని తెలిపారు.

## మృతురాలి భౌతిక దేహానికి నివాళులు అర్పించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి...



ప్రజా స్వేచ్ఛ/ నర్సంపేట ఆర్సీ :-
ఈరోజు నెక్కొండ బీసీ కాలనీ వాస్తవ్యులు అవురుపెల్లి వీరలక్ష్మి.మరణించగా మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి. ఈ కార్యక్రమం లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్. ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ. రామరాపు రాము. తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ప్రజా స్వేచ్ఛ/ నర్సంపేట ఆర్సీ :-
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బొజ్జ విక్రమ్ - ఉమ.కుమార్తె సిఫాల - శ్రీకాంత్ రెడ్డి వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు నెక్కొండ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, నెక్కొండ మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, లాయర్ షేక్ అబ్దుల్ నబీ,సూరం రాజి రెడ్డి,మల్రెడ్డి కోటి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# 14న హ్యుండాయ్ ఐపీఓ.. రూ.25 వేల కోట్ల నిధుల సేకరణే లక్ష్యం..!




దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం 'హ్యుండాయ్ అనుబంధ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. రూ.25 వేల కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో వస్తున్న హ్యుండాయ్ మోటార్ ఐపీఓ ఈ నెల 14న ప్రారంభం అవుతుందని భావిస్తున్నారు. ఇంతకుముందు రూ.21 వేల కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఐపీఓ అతిపెద్దది. కానీ ఐపీఓకు వెళ్లేందుకు గత జూన్ నెలలో సెబీకి హ్యుండాయ్ మోటార్ ఇండియా సమర్పించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్పీ) ప్రకారం ఎల్ఐసీ కంటే హ్యుండాయ్ ఐపీఓ లక్ష్యం అతిపెద్దదని భావిస్తున్నారు.ఐపీఓ ద్వారా ఆఫర్ ఫర్ సేల్ కింద 14,21,94,700 ప్రమోటర్ ఈక్విటీ షేర్లను హ్యుండాయ్ మోటార్ ఇండియా విక్రయించనున్నదని సమాచారం. తద్వారా కనీసం 300 కోట్ల డాలర్లు (రూ.25 వేల కోట్లు) నిధులు సేకరించాలని హ్యుండాయ్ తలపెట్టినట్లు తెలిసింది. 2003లో జపాన్-భారత్ జాయింట్ వెంచర్ కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి ఐపీఓ తర్వాత ఆటోమొబైల్ పరిశ్రమలో వస్తున్న ఆటోమొబైల్ సంస్థ ఐపీఓ మొదటిది కానున్నది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా దక్షిణ కొరియా సంస్థ హ్యుండాయ్ తన ప్రమోటర్ వాటాలో 15-20 శాతం విక్రయిస్తుందని తెలుస్తోంది. గత నెల 24న హ్యుండాయ్ ఐపీఓకు సెబీ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం భారత్ కార్ల మార్కెట్లో మారుతి సుజుకి తర్వాత హ్యుండాయ్ మోటార్ ఇండియాదే స్థానం. 1996లో భారత్ మార్కెట్లోకి ఎంటరైన హ్యుండాయ్.. ప్రస్తుతం వివిధ సెగ్మెంట్లలో 13 కార్లను విక్రయిస్తోంది.

## మస్క్ చేతిలో ఎక్స్ విలువ భారీగా పతనం.. ఎంతంటే..



ఎక్స్ (ట్విటర్) విలువ రెండేళ్ల క్రితం ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన సమయంతో పోలిస్తే, ఏకంగా 80 శాతం తగ్గిందని పెట్టుబడుల దిగ్గజ సంస్థ ఫెడెలిటీ తెలిపింది. మస్క్ యాజమాన్యంలో కంపెనీ ఆర్థిక పనితీరు, భవితవ్యంపై తలెత్తిన ఆందోళనలే ఇందుకు కారణమని వెల్లడించింది. 2022 అక్టోబర్‌లో ట్విటర్‌ను మస్క్ 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. భారతీయ కరెన్సీలో 3.7 లక్షల కోట్లన్నమాట. ఆ తర్వాత ఎక్స్ఛేంజీల్లో ఎక్స్ షేరు ట్రేడ్ కాకపోయినప్పటికీ, ఫెడెలిటీ మాత్రం ఎక్స్‌లో తనకున్న షేర్ల విలువను వెల్లడిస్తోందితాజా నివేదిక ప్రకారం.. ఫెడిలిటీకి ఎక్స్‌లో ఉన్న షేర్ల విలువ 2022 అక్టోబరులో 19.66 మిలియన్ డాలర్లు కాగా, 2024 ఆగస్టు చివరకు 4.2 మి. డాలర్లకు పతనమైంది. అంటే 79 శాతం క్షీణించిందన్నమాట. వీటి ప్రకారం ఎక్స్ మొత్తం విలువ 9.4 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.78 వేల కోట్లే అవుతుంది. మస్క్ కొనుగోలు చేసినప్పటి విలువతో పోలిస్తే ఇది చాలా తక్కువ కావడం గమనార్హం.

అంగీకరించని విశ్లేషకులు..

ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ విలువ తగ్గిందని ఫెడెలిటీ వేసిన అంచనాలను కొందరు విశ్లేషకులు అంగీకరించట్లేదు. దీర్ఘకాలంలో మస్క్ చెల్లించిన విలువ కంటే ఎక్కువ విలువకు ఎక్స్ చేరుకుంటుందని వారు అంటున్నారు. ప్రస్తుతం ఎక్స్ 15 బిలియన్ డాలర్లకు చేరి ఉండొచ్చని వెడిబుల్ సెక్యూరిటీస్ ఎండీ డాన్ ఐవెస్ అన్నారు. వినియోగదారులను ఆకర్షించడంలో ఎక్స్ సఫలమైందని.. అయితే ఎక్స్.. ప్రస్తుతం కొన్ని ఒడుదొడుకులు ఎదుర్కుంటోందని తెలిపారు. ఈ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం కేవలం 4 శాతం 'బ్రాండ్ సేఫ్టీ'నే అందిస్తోందని.. గూగుల్ ఇచ్చే 39 శాతంతో పోలిస్తే ఇది చాలా తక్కువ అని ప్రకటనదారులు భావిస్తున్నారు. వచ్చే ఏడాది ఎక్స్‌లో తమ వ్యయాలు తగ్గించుకోవాలని 26 శాతం మార్కెటర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# పశ్చిమాసియాలో యుద్ధ భయాలు.. స్టాక్ మార్కెట్లు క్రాష్..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు దేశీయ మార్కెట్లపై ప్రభావం పడింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయడంతో యుద్ధ వాతావరణ నెలకొన్నది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించడంతో మార్కెట్లు నష్టాల్లో ఊభిలోకి జారుకున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ రెండుశాతానికిపైగా పడిపోగా.. దాదాపు రూ.11లక్షలకోట్లకుపైగా మదుపరుల సంపద ఆవిరైంది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ముడి చమురు ధరలు పెరిగాయి. ఇక బీఎస్ఈలో లిస్ట్ అయిన అన్ని కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5.63లక్షల కోట్లు తగ్గి రూ.469 కోట్లకు పడిపోయింది. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,002.09 మొదలైంది. మొదట్లోనే 1,250 పాయింట్లకుపైగా నష్టాల్లో ట్రేడింగ్ మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 82,434.02 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 1,769.19 పాయింట్ల నష్టంతో 82,497.10 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 546.80 పాయింట్లు పతనమై.. 25,250.10 వద్ద ముగిసింది. ఇటీవల వరుస లాభాలతో స్టాక్ మార్కెట్లు కొత్త రికార్డులను సృష్టిస్తూ వచ్చాయి. దాదాపు రెండు నెలల అనంతరం పతనమ్యాయి. ట్రేడింగ్‌లో దాదాపు 1,077 షేర్లు పురోగమించగా.. 2740 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో బీపీసీఎల్, ఎల్ అండ్ టీ, టాటా మోటార్స్, శ్రీరామ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ ఉన్నాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఓఎన్‌జీసీ లాభపడ్డాయి. అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. రియాల్టీ 4.5 శాతం, ఆటో, బ్యాంక్, మీడియా, క్యాపిటల్ గూడ్స్, ఆయిల్, గ్యాస్ ఇండెక్స్ 2నుంచి 3శాతం చొప్పున నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 2శాతం చొప్పున పతనమయ్యాయి.

# ప్రారంభమైన ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్

-నేడు న్యూజిలాండ్‌తో టీమిండియా మొదటి మ్యాచ్



ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో టీమిండియా నేడు న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్ ఆడనుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ దుబాయ్‌లో జరుగనుంది. ఈ టోర్నీలో భారత్ గ్రూప్-ఎలో ఉండగా భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ , శ్రీలంక ఉన్నాయి. భారత్ అక్టోబర్ 6న పాకిస్థాన్‌తో తలపడనుండగా.. 9న శ్రీలంకతో తలపడనుంది. అక్టోబర్ 13న ఆస్ట్రేలియాతో భారత్ చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. గ్రూప్-ఎలో జట్ల గురించి టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. స్టార్ స్పోర్ట్స్‌లో హర్భజన్ సింగ్ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియాతో భారత్ చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగనున్నప్పటికీ.. ఆస్ట్రేలియా బలమైన జట్టు, ఎక్కడైనా ఓడించడం కష్టం. తాజాగా భారత్‌తో సిరీస్ గెలిచిన తర్వాత శ్రీలంక కూడా పెద్ద సవాల్‌గా మారనుంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక వంటి పటిష్టమైన జట్లు ఉన్నప్పటికీ.. భారత్‌కు ఆస్ట్రేలియా అతిపెద్ద పరీక్ష అని హర్భజన్ అభిప్రాయపడ్డాడు.భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను గెలుచుకునే అవకాశాల గురించి మాట్లాడిన హర్భజన్ సింగ్.. 'ఈ టోర్నీని గెలవగల జట్లలో భారతదేశం ఉందని చెప్పాడు. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, అద్భుతమైన స్పిన్నర్ దీప్తి శర్మ వంటి అనుభవజ్ఞులైన క్రీడాకారిణులు ఉన్న ఈ జట్టు ఈ టోర్నీని గెలవగలదు. వారు గొప్పగా క్రికెట్ ఆడుతున్నారు. ఇదే జోరును కొనసాగిస్తే టోర్నీని గెలవవచ్చు. భారత మహిళల జట్టు మైదానంలో ఉంటూ బేసిక్స్‌పై దృష్టి పెట్టాలి' అని హర్భజన్ సూచించాడు. మనసు పెట్టి ఆడాలని, అనవసర ఒత్తిడికి గురికావద్దని చెప్పాడు

# టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్ హవా !



సీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు దుమ్మురేపారు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో బుమ్రా ఆరు వికెట్లు పడగొట్టి టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని సాధించాడు. స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రెండో ర్యాంక్‌లో నిలిచాడు. ఇక బౌలింగ్‌లో బుమ్రా, అశ్విన్‌తో పాటు రవీంద్ర జడేజా (6వ ర్యాంక్) టాప్-10లో ఉన్నాడు. బంగ్లాదేశ్ సిరీస్‌లో తుదిజట్టులో చోటు దక్కని కుల్‌దీప్ యాదవ్ 16వ స్థానంలో నిలిచాడు. ఇక ఈ సిరీస్‌లో లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచిన యశస్వీ జైస్వాల్ రెండు స్థానాలు ఎగబాకి బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానానికి చేరాడు. మరోవైపు విరాట్ కోహ్లి ఏకంగా ఆరు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక రిషభ్ పంత్ తొమ్మిదో ర్యాంక్‌లో, రోహిత్ శర్మ 15వ ర్యాంక్‌లో, శుభ్‌మన్ గిల్ 16వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటింగ్‌లో జో రూట్, కేన్ విలియమ్సన్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు. తుదిజట్టులో చోటు దక్కించుకోలేకపోయిన అక్షర్ పటేల్ ఏడో స్థానంలో నిలిచాడు. ఇక టీమ్ ర్యాంకింగ్స్‌లో టీ20, వన్డేల్లో టీమిండియా అగ్రస్థానంలో ఉంది. టెస్టుల్లో రెండో స్థానంలో నిలిచింది. తొలి స్థానంలో ఆస్ట్రేలియా ఉంది.

# స్పోర్ట్స్

## గప్తిల్ 11 బంతుల్లో 62 పరుగులు



లెజెండ్స్ లీగ్ క్రికెట్ 2024లో భాగంగా కోణార్క్ సూర్యాస్ ఒడిశాతో జరిగిన మ్యాచ్‌లో సథరన్ సూపర్ స్టార్స్ ఆటగాడు మార్టిన్ గప్తిల్ మహోగ్రరూపం దాల్చాడు. ఈ మ్యాచ్‌లో గప్తిల్.. 54 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 131 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఫలితంగా సథరన్ సూపర్ స్టార్స్ కోణార్క్ సూర్యాస్ ఒడిశాపై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కోణార్క్ సూర్యాస్ ఒడిశా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. రిచర్డ్ లెవి 21 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 63 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలువగా.. యూసఫ్ పఠాన్ 22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 33 పరుగులు చేశాడు. అనంతరం 193 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సథరన్ సూపర్ స్టార్స్ కేవలం 16 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. మార్టిన్ గప్తిల్ ఒంటిచేత్తో సూపర్ స్టార్స్‌ను గెలిపించాడు. శ్రీవట్స్ గోస్వామి 18, మసకడ్జ 20, పవన్ నేగి 14 పరుగులు చేశారు. నవిన్ స్టీవర్ట్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో మార్టిన్ గప్తిల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ ఓవర్‌లో గప్తిల్ ఐదు సిక్సర్లు, బౌండరీ సహా 34 పరుగులు పిండుకున్నాడు. ఇదే మ్యాచ్‌లో నవిన్ స్టీవర్ట్ వేసిన మరో ఓవర్‌లోనూ గప్తిల్ రెచ్చిపోయాడు. ఇన్నింగ్స్ 15వ ఓవర్‌లో గప్తిల్ 29 పరుగులు (నాలుగు సిక్సర్లు, బౌండరీ) సాధించాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో నవిన్ వేసిన రెండు ఓవర్లలో గప్తిల్ 11 బంతులు ఎదుర్కొని 62 పరుగులు రాబట్టాడు. ణిపాల్ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ గప్తిల్ చెలరేగిపోయాడు. డేనియల్ క్రిస్టియన్ వేసిన ఓ ఓవర్‌లో 30 పరుగులు పిండుకున్నాడు. ఇందులో నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీ ఉన్నాయి. ఈ మ్యాచ్ మొత్తంలో 29 బంతులు ఎదుర్కొన్న గప్తిల్ 8 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 68 పరుగులు చేశారు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492